

కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్‌పి

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ను, జిల్లా నూతన ఎస్‌పి రాహుల్ మీనా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్‌పికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇద్దరూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాల సమర్ధవంతగా అమలు తదితర అంశాలపై చర్చించారు. .


కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న ఎస్‌పి రాహుల్ మీనా

యుటిఎఫ్ రణభేరికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతా గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగింది. ఈ నెల 15న కాకినాడ జిల్లా తుని వద్ద ప్రారంభమైన యాత్ర కాకినాడ, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి జిల్లాల గుండా సాగి బుధవారం రాత్రి కోనసీమ జిల్లా అమలాపురానికి చేరుకుంది. యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఈ జాతాకు ఘనంగా స్వాగతం పలికారు. ముమ్మిడివరం, పి.గన్నవరం, అంబాజీపేట, కొత్తపేట, రావులపాలెం మండలాల్లో సాగింది. రావులపాలెం మండలం సిద్ధాంతం వద పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించింది.

ఉపాధ్యాయులపై పనిఒత్తిడిని తగ్గించాలి

ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తొలగించాలని, లేనిచో ప్రభుత్వం చేపట్టే బోధ నేతర పనులన్నింటినీ బాయ్ కాట్ చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విజయవంతం అయిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్ర కుమార్, ఎంటివిఎస్.సుబ్బారావు తెలియజేశారు. జాత రెండు రోజులు పాటు మండపేట, రామచంద్రపురం, యానాం, ముమ్మిడివరం, అమలాపురం, మామిడికుదురు, రాజోలు , పి.గన్నవరం, కొత్తపేట, రావుల పాలెం మీదుగా కొనసాగి, సిద్ధాంతం నందు పశ్చిమగోదావరి జిల్లాలో ప్రవేశించిందని తెలియజేశారు. ఈ జాతా నందు రాష్ట్ర కార్యదర్శులు ఎస్.జ్యోతి బసు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణకుమారి, టివివి జిఆర్.చక్రవర్తితో పాటుగా, పెంకె వెంకటేశ్వరరావు, జివి.రమణ, కేశవరావు మొదలగు జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖల నాయకత్వం తో పాటుగా జిల్లా లో జరిగిన జాతా నందు సుమారు 500 పైగా ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు.

పిఆర్‌సి, డిఎలు వెంటనే ప్రకటించాలి

యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రణభేరి జాత నాలుగో రోజు మామిడికుదురు సెంటర్కు గురువారం చేరుకుంది మామిడి కుదురు సెంటర్లో జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతి బసు ప్రసంగిస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయులపై అధిక భారాన్ని బోధ నేతర పనులుగా ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. మాకు రావలసిన పిఆర్‌సి, నాలుగు విడతలు డిఎలు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి జాతాలు నిర్వహిస్తున్నామన్నారు. వెంటనే బోధనేతర పనులు రద్దు చేయాలని, ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పిఆర్‌సి కమిషన్ నియమించి ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌టీవీ సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు పి సురేంద్ర, గౌరవాధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులంతా బైక్ ర్యాలీ చేస్తూ రాజోలు వైపు నినాదాలు చేస్తూ వెళ్లారు


అమలాపురంలో యుటిఎఫ్ రణభేరి జాతాలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్


మామిడికుదురులో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు

సమస్యల పరిష్కారం కోరుతూ యూటీఎఫ్ రణభేరి ర్యాలీ

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ పి.గన్నవరం మండలం యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పి.గన్నవరం నుంచి అమలాపురం యుటిఎఫ్ హోం వరకు రణభేరి ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలతో కూడిన డిమాండ్ల పత్రాలని జిల్లా విద్యాశాఖాధికారికి అందజేశారు.ఈ ర్యాలీలో పి. గన్నవరం మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక, విద్యారంగ సమస్యలపై రణభేరి ర్యాలీ

ఆర్థిక విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం అంబాజీపేట హైస్కూల్ నుంచి అమలాపురం యుటిఎఫ్ హోం వరకూ ర్యాలీ నిర్వహించారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధించాలని, ఉమ్మడి సర్వీసు రూల్ ప్రమోషన్ కల్పించాలని, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ శాఖతో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటిఎఫ్ రణభేరి జాతా కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండల లో హైస్కూల్స్ సందర్శించి సమస్యలు సేకరించారు. కార్యక్రమంలో యుటిఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా కార్యదర్శి వై.మురళి, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ టి.విజయకృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కెపిసిహెచ్.సూర్యారావు, జి.రామ్‌కుమార్ పాల్గొన్నారు.




అంబాజీపేట హైస్కూల్ నుంచి యుటిఎఫ్ రణభేరి ర్యాలీ

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ తగదు

- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు
- నేడు చలో అమలాపురం

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ తగదని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు.అమలాపురంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణకు నిరసనగా ఈ నెల 19న మామిడికుదురు నుంచి చలో అమలాపురం ర్యాలీ తల పెట్టామని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మామిడికుదురులో వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కటకం శెట్టి ఆదిత్య స్వగృహం వద్ద గురువారం జరిగిన సమావేశంలో సూర్యారావు మాట్లాడారు. అధికారం చేపట్టి 15 నెలలు గడిచిన ఇంత వరకు ఏం సాధించారని ప్రభుత్వాన్ని నిలదీశారు హైకోర్టు నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. పోలవరాన్ని భ్రష్టు పట్టించారని, విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. ఆరోగ్య సేవలు నిలిచిపోయాయన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థమవుతుందా సిఎం చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. గత వైసిపి హయాంలో స్థాపించిన 17 మెడికల్ కళాశాలలు అమ్మడమేనా కూటమి ప్రభుత్వం సంపద సృష్టి అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కూనపరెడ్డి రాంబాబు, గుబ్బల మనోహర్, తులా గోపాలకృష్ణ, కంచి శ్రీరామ్, పినిసెట్టి నాగబాబు, తోట ప్రసాద్, భూపతి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


వైసిపి సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

వృత్తి పన్నుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - అమలాపురం

రాజమహేంద్రవరం డివిజన్ జాయింట్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, అమలాపురం ఎబిసిడి ఫుడ్ కోర్టులో వృత్తి పన్ను చట్టంపై వ్యాపారస్తులకు, టాక్స్ కన్సల్టెంట్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమిషనర్ అమలాపురం జిఎస్‌టిఒ భక్తవత్సలరావు, శ్రీనివాస రెడ్డి, జివిఎస్ ఎన్.ప్రసాదు, ఆఫీసు సిబ్బంది ఈ సమావేశం నిర్వహించారు. సదస్సులో అసిస్టెంట్ కమిషనర్ ఎం. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వార్షిక టర్నోవర్ రూ.10 లక్షలు ఉన్న వ్యాపారస్తులు తమ టర్నోవర్ ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాలని సూచించారు. స్థానిక వ్యాపారులు, టాక్స్ కన్సల్టెంట్లు అడిగిన సందే హాలకు వారు సమాధానాలు ఇచ్చి, నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, బోణం సత్తిబాబు, ఛాంబర్ గౌరవ సలహాదారు కంచపల్లి అబ్బులు, జిల్లా టాక్స్ కన్సల్టెంట్ అధ్యక్షులు పి. వెంకటేశ్వరరావు, అమలా పురం టాక్స్ కన్సల్టెంట్ సెక్రటరీ కె. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ జగన్‌మోహన్‌రెడ్డి

ఎంపిడిఒ కృష్ణకు అభినందన

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన డి.కృష్ణను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బి.గోవిందరావు,అడబాల శ్రీరామ చంద్రమూర్తి, పెట్టా నాగేశ్వరరావు, చిక్కం శ్రీనివాసరావు, డి.బాల బాలాజీ, ఎండి.షెహన్‌షా, ఆకుల సాయి గణేష్, దంగేటి శివప్రసాద్, కె.స్పందన, ఎస్.రాజ్ కుమార్, పివివిపిడి. శ్రీ మహాలక్ష్మి, డి.నాగధనసుమ, ఎం.శశిప్రియ, సిహెచ్ ఎస్ఎం.లక్ష్మి, ఎం.కుమారి తదితరులు ఉన్నారు.


అభినందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు


నిత్యావసర సరుకులు అందిస్తున్న ఆర్‌డిఒ

పేదరిక నిర్మూలనే పి.4 లక్ష్యం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పి.4 కార్యక్రమం లక్ష్యమని కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్ అన్నారు. గురువారం మండలంలోని ర్యాలి ప్రభుత్వ ప్రధాన ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ పి.4 కార్యక్రమం ద్వారా ఇద్దరు విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు నిత్యావసరాలతో పాటు వారి జీవనోపాధికి సహాయ పడే పూతరేకులు తయారీ మెటీరియల్, విద్యార్థులకు కావలసిన విద్యాసామగ్రి అందజేశారు. అనంతరం ఆధునిక ఫిజియోథెరపీ ఉచిత వైద్యశిబిరాన్ని డాక్టర్ మోహిత్ సీతల ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించి అవసరమైన వారికి ఫిజియో థెరపీ మెటీరియల్, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుమారు 60 మంది ఫిజియో థెరపీ ఉచిత వైద్య సేవలను వినియోగించుకొన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రాజేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి బికెఎస్ఎస్.వెంకట్ రామన్, గ్రామ సచివాలయ సిబ్బంది, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు సూర్యచంద్రరావు, శ్రీకాంత్, తేజశ్రీ, శ్రీధర్, కుమారలక్ష్మి, అన్నపూర్ణ, శ్యామ్, రిషిత్, జాన్వీక పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి విఆర్‌ఎల డిమాండ్



ముమ్మిడివరంలో విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

తమ సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఎలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రాలు అందజేశారు.

ముమ్మిడివరం: సమాన పనికి సమాన వేతనంతో పాటు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముమ్మిడివరం గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్‌ఎ)ల సంఘం డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమైఖ్యాంధ్ర శిబిరం నందు గురువారం ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నానిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అలాగే తహశీష్దార్ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న అటెండర్, నైట్ వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాల న్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 19న తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన ధర్నాలు చేయడమే కాకుండా తహశీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. 20న ఆర్‌డిఒ కార్యాలయాల ముట్టడిని చేపట్టి, 22న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ఆందోళనలో విఆర్‌ఎలు పాల్గొని విజయవంతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో గోదాశి సత్య నారాయణ, రావి అర్జునరావు, మగాపు పరశురాముడు, వంటపాటి శ్రీనివాసరావు, పూలపే వెంకటేశ్వరరావు, పాము భారతి దేవి, అబ్బ దాసుల లక్ష్మి, కె.లోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం**:మండలంలోని 17 గ్రామాల విఆర్‌ఎలు తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్‌ఎల ప్రధాన సమస్యలైన పేస్కేలు అమలు, నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలని, అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలని, కారుణ్య నియామకాలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. వాటిని తక్షణం పరిష్కరించాలని తహశీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఈనెల 20న ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని విఆర్‌ఎలు తెలిపారు. **కపిలేశ్వరపురం:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో మండల విఆర్‌ఎలు పాల్గొని నిరసన తెలిపారు. మండల విఆర్‌ఎ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పలివెల నాగేశ్వరరావు, సాకా వీర్రాజు, శివప్రసాద్, శ్రీని వాస్ మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎ.శివప్రసాద్, శ్రీనివాస్, మండల విఆర్‌ఎలు పాల్గొన్నారు. **మామిడికుదురు**: సమస్యలు పరిష్కారం కోరుతూ మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఎలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎంవెంకటేశ్వరరావు, కార్యదర్శి కె.సత్యనారాయణ, ఎం.సుబ్రహ్మణ్యం, కె.సీతారామయ్య, యు.కొర్లపాటి తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** అయినవిల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరు తూ విఆర్‌ఎలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పసుపులేటి నారాయణ, బొంతు కనక రత్నం, రాయి శ్రీనివాసరావు, సయ్యద్ అలీషా వివిధ గ్రామాల విఆర్‌ఎలు, సహాయకులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాట్రేనికోన మండల గ్రామ రెవెన్యూ సహాయకులు విధులు బహిష్కరించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి రిలే దీక్షలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సుబ్బలక్ష్మికి విఆర్‌ఎలు అందజేశారు. 19,20,22 తేదీల్లోనూ ధర్నాలు, రిలే దీక్షలు చేపడతామని నాయకులు తెలిపారు. మండల విఆర్‌ఎ సంఘం నాయకులు పలివెల కోటేశ్వరరావు, కాంద్రేగుల రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కాట్రేనికోనలో..



అయినవిల్లిలో..



కపిలేశ్వరపురంలో విఆర్‌ఎల ధర్నా


పోషణ్ మహాపై అవగాహనా ర్యాలీ

పోషణ్ మహా కార్యక్రమంపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చెముడులంక అంగన్‌వాడీ కేంద్రంలో సుపోషిత్ భారత్, సక్షం భారత్‌లపై గురువారం అవగాహనా సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.వరలక్ష్మి దేవి మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ మాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, బాలలకు పౌష్టికాహారం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ఐవైసిఎఫ్, ఊబకాయం, పురుషుల భాగస్వామ్యం వంటి అంశాలపై మాట్లాడారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీలు తయారు చేసిన పోషకాహార వంటలపై పోటీలతో పాటుగా బిఎంఐ ఎదుగుదల నిర్ధారణకు కొలతల శిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే చక్కెర, నూనె తదితర వాటి వినియోగాన్ని తప్పకుండా తగ్గించాలని అందుకు తగిన వివరణ ఇచ్చి సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు యు.సుశీల, రామలక్ష్మి, సూర్యకుమారి, జ్యోతి, సత్యవతి, ఆశ మణి కుమారి, తదితరులు పాల్గొన్నారు.


ద్రాక్షారామం-యానాం రోడ్డులో భారీ వర్షం

ద్రాక్షారామంలో భారీ వర్షం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. బుధవారం ద్రాక్షారామంలో భారీ వర్షం కురిసింది. ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించి పోయింది. ప్రయాణికులు ఎక్కడికక్కడే నిలిచి పోయారు. భారీ వర్షాలతో పలు రోడ్లు జలమయమయ్యాయి. అయితే ఈ వర్షాలు తొలకరి వరిచేలకు బాగా ఉపకరిస్తాయని రైతులు చెబుతున్నారు. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వర్తక, వాణిజ్య వ్యాపారాలు స్తంభించాయి. జన సంచారం లేక మెయిన్ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

అంతర పంటల సాగుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - కొత్తపేట

వ్యవసాయ సాగులో అధిక దిగుబడి, భూసార పరిరక్షణ కోసం అంతర పంటలు, మిశ్రమ పంటల సాగు కీలకమని కొత్తపేట మండల వ్యవసాయ అధికారి కె.ద్వారకా దేవి అన్నారు. కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ కె.పెద్దిరాజు అధ్యక్షతన ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డిసిహెచ్.పాపారావు ఆధ్వర్యంలో ఎపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సెప్టెంబర్ థీమ్ 'గ్రీన్ -ఎపి'లో భాగంగా గురువారం 'పంటపొలాల్లో అంతర పంటలు, మిశ్రమ పంటలు సాగు విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని" నిర్వహించారు. ద్వారకా దేవి పప్పుదినుసులు వంటి పంటలు నత్రజని స్థిరీకరించి భూసారాన్ని పెంచుతాయని, ప్రకతి వైపరీత్యాల సమయంలో ఒక పంట నష్టపోయినా, రెండో పంట ఆదాయాన్ని కలిగిస్తుందని వివరించారు. రైతులకు ఆర్థిక భద్రత కలిగించి, మార్కెట్లో వివిధ పంటల ద్వారా ఆదాయ అవకాశాలు పెరుగు తాయని, వేరుశెనగలో కంది, మొక్కజొన్నలో మినుము వంటి పంటలు తెలుగు రాష్ట్రాల్లో అంతర పంటలుగా సాగు అవుతున్నా యన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, డాక్టర్ జి.శ్రీనివాసులు, డాక్టర్.కె. అంకమ్మరావు, డాక్టర్.కె.సత్యనారాయణ, సాయి కృష్ణ, కెఎస్ఎస్.ప్రసాద్, బి.విజయ కుమార్, హేమలత, ప్రసన్న జ్యోతి, సుక్రుదవల్లి, జానిక్యరాం,సిహెచ్.విజయ కుమార్, సుధాకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొత్తపేట మండల వ్యవసాయ అధికారి

గ్రీన్ ఏపి పై అవగాహనా సదస్సు

రామచంద్రపురం: పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గ్రీన్ ఎపి' అనే అంశంపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ చెట్ల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. మనందరి ఆరోగ్యం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.శ్రీను, డాక్టర్ పి.సారా, గీతా, ఆర్ఎన్.రఘురాం, ఇతర అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

కుందూరులో పొలంబడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలో గురువారం మంచి వ్యవసాయ పద్ధతులపై పొలంబడి ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందుల విష ప్రభావం గుర్తులపై చార్టు ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు సభ్యులు నాయుడు, విఎఎన్.రేవతి కృష్ణ తేజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వాడపల్లి ఆలయ ఛైర్మన్‌గా వెంకటరాజు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో ధర్మకర్తల నియమకానికి అర్హత గల వారు దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది దరఖాస్తు చేసుకున్నారు. ఆత్రేయపురం గ్రామానికి చెందిన మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రామ నాయకుడు ముదునూరు వెంకటరాజు పేరు ఛైర్మన్‌గా ఖరారు అయింది. అక్టోబర్ 10వ తేదీ నుంచి వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్స వాలకు ముందే ధర్మకర్తల పాలక మండలి కొలువు తీరనుంది. దీంతో ఆలయానికి వచ్చే యాత్రి కులకు సౌకర్యాలు కల్పించడం లో ధర్మకర్తల పాలకమండలి ప్రత్యేక భూమిక పోషించనున్నారు. గతంలో ఐదుగురితో కూడిన ధర్మకర్తల పాలకమండలి ఉండేది. ఆలయానికి డిప్యూటీ కమిషనర్ హోదా ఉండడంతో 17 మంది ధర్మకర్తల పాలకమండలి కొలువు తీరనుంది


వెంకటరాజు

నేటి నుంచి జడ్.మేడపాడు రైల్వేగేట్ మూసివేత

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం జడ్.మేడపాడు వద్ద ఉన్న రైల్వే గేటును రైల్వేట్రాక్ మరమ్మతులు కారణంగా ఈనెల 19న శుక్రవారం నుంచి 23వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు సామర్లకోట రైల్వే సెక్షన్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే గేట్ మూసివేత కారణంగా ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు, సహకరిం చాలని కోరారు. ప్రత్యామ్నాయంగా ద్వారపూడి ఫ్లయ్ఓవర్ పైనుంచి రాకపోకలు సాగించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విశ్వేశ్వరాయపురంలో వైద్యశిబిరం నిర్వహణ

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో సుబ్బమ్మ మిషన్ ఆసుపత్రి మోరిపోడు వారి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. పాస్టర్ పిల్లా రాజు సమన్వయంతో సజీవుని ప్రార్థన మందిరం, ఇలపకుర్తి వారి మెరక వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొని రోగులు వైద్య పరీక్షలు చేశారు. స్థానిక పంచాయతీ సర్పంచ్ చెల్లిబోయిన హెలినా, నాయకులు హరికృష్ణ తదితరులు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



నకిలీ ఎస్ఐ వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

నకిలీ ఎస్ఐ గుట్టురట్టు

పోలీసులకు చిక్కిన కేటుగాడు

ప్రజాశక్తి- కొవ్వూరు

పోలీస్ యూనిఫామ్ వేసుకుని నకిలీ ఎస్ఐ అవతారం ఎత్తి హైవేపై వాహనాల నుంచి సొమ్ములు వసూలు చేస్తున్న కేటుగాడిని కొవ్వూరు రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రూరల్ ఎస్ఐ కె.శ్రీహర్రావు తెలిపిన వివరాలు ప్రకారం... ధవలేశ్వరంలోని బొమ్మరిల్లు అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటున్న సరెళ్ల సంజయ్‌రాజు అనే వ్యక్తి నకిలీ పోలీస్ అవతారం ఎత్తి మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. మంగళవారం అర్ధరాత్రి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ఆపి నిద్రిస్తున్న ఐసర్ వ్యాన్ డ్రైవర్‌ను సంజయ్‌రాజు బెదిరించి సొమ్ములు కాజేశాడు. ఆ సమయంలో ఐసర్ వ్యాన్ డ్రైవర్‌కు అనుమానం వచ్చి నకిలీ ఎస్ఐ వచ్చిన బైకు నెంబర్‌ను నోట్ చేసుకున్నాడు. రూరల్ పోలీసులను ఆశ్రయించడంతో కేటుగాడి గుట్టు బయటపడింది. నిందితుడు సంజయ్ రాజును అరెస్టు చేసి కొవ్వూరు కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితునికి రిమాండ్ విధించారని తెలిపారు. రాజమండ్రి వన్ టౌన్, త్రీ టౌన్, రాజానగరం, రావులపాలెం, శ్రీకాకుళం జెఆర్‌పురం పోలీస్ స్టేషన్‌ల్లో నిందితునిపై కేసులు ఉన్నాయన్నారు. 24 గంటల్లోనే నకిలీ ఎస్ఐను పట్టుకున్న పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్ సైకిల్ పై వెళుతున్న యువకుడిని వ్యాన్ ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగర పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి 216 పై రాజుపాలెం సెంటర్ వద్ద మోటార్ సైకిల్ మెకానిక్‌గా పని చేస్తున్న గుబ్బల పవన్ కుమార్ (27) మోటార్ సైకిల్‌పై రాజుపాలెంలోని తన ఇంటికి వెళుతున్నాడు. ఎదురుగా వస్తున్న వ్యాన్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టి, పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఈడ్చుకుని వెళ్లిపోవడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని శవ పంచానమా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



అధికారులు స్వాధీనం పరుచుకున్న ఎరువుల లారీ

40 టన్నుల యూరియా స్వాధీనం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తి, వన్నెపూడిలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా బుధవారం రాత్రి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ ఐ.గోపాలకృష్ణ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. తాటిపర్తి పెద్ద చెరువు దగ్గర యూరియాతో ఉన్న రెండు లారీల్లో 40.250 టన్నుల యూరియా బస్తాలను గుర్తించారు. యూరియా బస్తాలను శ్రీనాగదుర్గ పురుగు మందుల షాపు వారు అధిక ధరకు అమ్మకాలు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. రెండు లారీలను సీజ్ చేశారు. వారిపై 6 ఎ కేసు నమోదు చేసినట్టు సిఐ జి.శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మణ స్వామి తెలిపారు. ఈ దాడుల్లో పిఠాపురం వ్యవసాయ శాఖ ఎడి పి.స్వాతి, ఎఒ కెవివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బొబ్బిల్లంకలో చోరీ

ప్రజాశక్తి - సీతానగరం

బొబ్బిల్లంక గ్రామానికి చెందిన లంకే రాంబాబు ఇంట్లో చోరీ జరిగిందని బుధవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాంబాబు కుటుంబం కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం గ్రామంలో బంధువులు ఇంటికి వెళ్లింది. బుధవారం స్వగ్రామైన సీతానగరం మండలం బొబ్బిల్లంకలో ఇంటికి వచ్చారు. ఇంటి పైకప్పు పెంకులు తొలగించి ఉండటం గమనించారు. లోపలికి వెళ్ళి చూడగా రూ.50వేల నగదు, నాలుగు గ్రాముల బంగారం, వెండి పట్టీలు, వెండి గ్లాసు, వెండి ప్లేటు అపహరణకు గురైయ్యాయని గుర్తించాడు. వెంటనే పోలీసులు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రామ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కొంతమూరు విద్యార్థుల ఎంపిక

రాజమహేంద్రవరం : రాష్ట్ర స్థాయి ఆత్య పాత్య పోటీలకు రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఆత్య పాత్య క్రీడా సంఘం అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ తెలిపారు. కొంతమూరు జడ్‌పి పాఠశాలలో గురువారం ఈ ఎంపకలు జరిగాయన్నారు. పాఠశాలకు చెందిన ఐదుగురు బాలికలు, 11 మంది బాలురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. 25, 26వ తేదీల్లో నకరికల్లులో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి.రత్నకళ, పిఇటి టి.సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గోకవరం : గోకవరంలోని రాజా పబ్లిక్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు లింపాటిక్ ఫైలేరియాసిస్ వైద్య పరీక్షలు గురువారం నిర్వహించారు. కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు తిరన్, నిఖిత ఆధ్వర్యంలో నిర్వహించారు. 142 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.సూర్యప్రకాష్, ఎంఎఒ పి.శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీహరి, హెచ్‌వి రాజేశ్వరి, ఎల్‌టి బి.ఝాన్సీలక్ష్మి, ఎంఎల్‌హెచ్.పిలు, ఎఎన్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లాకు 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయిందని జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు తెలిపారు మామిడికుదురు సొసైటీలో గురువారం ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ తో కలిసి యూరియా విక్రయాలు పరిశీలించారు జిల్లాలో 1,56,565 ఎకరాల విస్తీర్ణంలో సార్వాసాగు చేశారన్నారు జిల్లాకు 16 వేల టన్నుల యూరియా అవసరంకాగా దానికన్నా అదనముగా యూరియా వచ్చిందన్నారు. మరో 500 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందన్నారు ప్రతి రైతు నానో యూరియా వాడాలన్నారు. దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. దీంతో పాటు ప్రకృతి వ్యవసాయ విధానం ఎంతో లాభదా యకమన్నారు. ప్రకతి సేద్యం వల్ల భూములు సారవంతం కావడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించవచ్చు అన్నారు ఆయన వెంట ప్రకతిసేద్యం వ్యవసాయాధికారి కె.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ, సొసైటీ సభ్యులు మట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కషాయాల తయారీపై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రకృతి వ్యవసాయంలో కషాయాలపై రైతులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ అధికారి టి.మణిదీప్ తెలిపారు. వెలంపాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద పొలంబడి కార్యక్రమం ఏర్పాటు చేశారు. వెన్న శ్రీనివాస్ అనే రైతు పొలంలో ఉల్లి వేప, కషాయం అగ్నాస్త్రం డ్రోన్ స్ప్రే చేయించారు. అగ్నాస్త్రం స్ప్రే చేయడం వల్ల ఆకు ముడత పురుగు కాండం తొలిచే పురుగు, కాయ తొలిచే పురుగు , వేరు పురుగులు నివారణ అవుతుందన్నారు.ఉల్లి, వేపకషాయం స్ప్రే చేయడం వల్ల తామర పురుగు పేను బంక తెల్ల దోమ, అగ్గి తెగులు నివారించవచ్చని రైతులందరూ ఈ ప్రకృతి వ్యవసాయ కషాయాలు ఉపయోగించుకుని ఖర్చు తగ్గించుకుని తద్వారా ఆదాయం పెంచు కోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వేలంపాలం గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శివరామకృష్ణ, సతీష్, కూటమి నాయకులు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



అంబాజీపేట హైస్కూల్ విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డిఇఒ సలీం బాషా

మార్కుల సాధన కోసం మార్గదర్శకాలు

ప్రజాశక్తి - అంబాజీపేట

టెన్త్ పబ్లిక్ పరీక్షలలో 600కు 600 మార్కులను విద్యార్థులు సాధించేందుకు డిఇఒ షేక్ సలీం బాషా మార్గదర్శకాలను సూచించారు. అంబాజీపేట హైస్కూల్‌ను గురువారం ఆయన సందర్శించారు. విద్యాశక్తి కార్యక్రమంలో భాగంగా టెన్త్ విద్యార్థుల అదనపు తరగతులను సమీక్షించారు. మూల్యాంకనం పుస్తకాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. మూల్యాంకనం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్‌ఎం కె. సాయిరాం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జెజెవి రాష్ట్ర కార్యదర్శి వర్గ ప్రత్యేక ఆహ్వానితునిగా డాక్టర్ రవికుమార్

ప్రజాశక్తి - మండపేట

పట్టణానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు, ప్రజా సైన్స్ ప్రచారకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ చల్లా రవికుమార్‌ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వర్గం ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించింది. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, పర్యావరణ, ప్రజాసైన్స్ కార్యక్రమాల్లో మూడు దశాబ్దాలుగా డాక్టర్ రవికుమార్ విశిష్టమైన సేవలు అందిస్తున్న కారణంగా ఆయనను ఈ పదవి వరించింది. డాక్టర్ రవికుమార్‌ని జెజెవి రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కెవివి.సత్యనారాయణ, కో కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివివి.వరప్రసాద్, జి.ఈశ్వరరావు, జిల్లా విద్యా విభాగ కన్వీనర్ పడాల రామచంద్రారెడ్డి, మండపేట మండల అధ్యక్షులు గొడవర్తి సుధాకర్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు గండి స్వామిప్రసాద్ అభినందించారు.

క్యాష్ కౌంటింగ్ మిషన్ అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఎపి గ్రామీణ బ్యాంక్ లక్ష్మీ పోలవరం శాఖ తరపున క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను విరాళంగా అందించారు. క్యాష్ కౌంటింగ్ మిషన్‌ను గురువారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావులకు గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జి.శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమం లో కూటమి నాయకులు, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం, గ్రామీణ బ్యాంక్ ప్లానింగ్ హెడ్ ఎమ్‌కెఎస్.శంకర్, లక్ష్మీ పోలవరం శాఖ మేనేజర్ డి.రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం విశాఖ జిల్లా చిన్న ముసిడివాడకు చెందిన సిరికి అప్పాజీరావు, శ్రీదేవి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.2,00,116, మండపేటకు చెందిన ఉంగరాల సీత రామ్ ప్రసాద్, పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.40,116 విరాళాలను ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు.

నేడు, రేపు లేఖర్ల పెన్ డౌన్

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోపభూయిష్టమైన 2.0 రిజిస్ట్రేషన్ విధానం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు నేపథ్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ ఆందోళనకు దిగుతున్నారు. ఈ విషయాన్ని గురువారం సామర్లకోట దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు మల్యాల సీతాపతి రావు, గోగు అప్పారావు, షేక్ అమీర్, పేకేటి చినపుత్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దస్తావేజు లేఖర్లకు రిజిస్ట్రేషన్ సమయంలో ఒటిపిలు బహిర్గతం చేయడానికి సంకోచిస్తున్నారు. ఆటో మ్యూటేషన్ సిస్టం చాలా మంచిదే కానీ సమన్వయం లోపం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కొండాలమ్మ చింత, బళ్లగేటు సెంటర్ ప్రాంతాల్లో గురువారం స్వచ్ఛతాహి సేవాకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు చెత్తను రోడ్డు పక్కన, మురుగు డ్రెయినేజీల్లో వేయవద్దన్నారు. ఇంట్లో వాడిన తడి, పొడి మరియు ఘన వ్యర్థాలైన చెత్తను నగర పంచాయతీ పరిధిలో పని చేసే క్లాప్ మిత్రా (పారిశుధ్య సిబ్బంది) చెత్తను సేకరించే వాహనాల్లో ఇంటింటికి వెళ్లి సేకరిస్తారన్నారు. వాటిని సాలిడ్ వేస్తే మేనేజ్మెంట్ కేంద్రాలకు తరలించి తడి, పొడి, హానికర చెత్తలను వేరు వేరు చేయడం ద్వారా ప్రాసిసింగ్ చేయడం సులభతరం అవుతుందన్నారు. తడి చెత్త నుంచి ఎరువులు, వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేయవచ్చునని, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా వాతావరణాన్ని కాపాడవచ్చునని అన్నారు. అలాగే హాని కరమైన చెత్త అంటే డైపర్స్, శానిటరీ నాప్కిన్స్, వాడేసిన సిరంజిలు, సూదులు, వ్యర్థ పదార్థాలు వంటి వాటిని రెడ్ డస్ట్ బిన్లలో వేసి ఇంటింటికి చెత్త సేకరణకు వాహనాలల్లో వేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం సాధించేందుకు ప్రజలు సహకరిం చాలన్నారు. కార్యక్రమంలో ఎఇ కె. శ్రీనివాస్, టిపిఒ బి.రాజేష్ బాబు, రామకృష్ణ ప్రసాద్, భాస్కరరావు, సూర్య సునీత మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా శారద బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపల్ శారదను సన్మానిస్తున్న సిబ్బంది తదితరులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా డిడి.శారద గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించిన శకుంతల నుంచి భాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ తాను కాకినాడ సాంబ మూర్తి నగర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చానన్నారు. పాఠశాల పరిస్థితులపై అవగహన పెంచుకుని, విద్యార్థులు మరియు పేరెంట్స్ సహకారంతో ఉత్తమ విద్యను అందించడంతో పాటు, నాణ్యమైన ఆహారాన్ని మౌళిక సదుపాయాలు అందించేందుకు కషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అప్పా కమిటీ జిల్లా అధ్యక్షుడు రేవు సురేష్, కార్యదర్శి వడ్డీ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ వడ్డి శ్యామ్‌ప్రసాద్, కమిటీ సభ్యుడు వీధి చంటిబాబు, ఎంవి.సూర్జం, నందికి శ్రీను, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో బాధ్యతగా నడుచుకోవాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

యువత రాజకీయాల్లోకి రావడం ఆహ్వానించదగ్గ విషయమని, రాజకీయాల్లోకి వచ్చిన యువత భాధ్యతగా నడుచుకోవాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదుర్ అన్నారు. గురువారం, సఖినేటిపల్లి మండలం, సఖినేటిపల్లి గ్రామంలో జరిగిన టిడిపి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాజీ జడ్‌పిటిసి సభ్యులు గొల్ల జేసు దాసు కుమారుడు గొల్ల జెస్పాల్ రాజకీయ పరిచయ వేదికగా సాగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. సఖినేటిపల్లి లూథరన్ హైస్కూల్ రోడ్డు త్వరలో పనులు పూర్తి చేస్తామని ఆయన పేరుకొన్నారు. యువనేత గొల్ల జెస్పాల్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి రుద్రరాజు పద్మరాజు, ఎఎంసి ఛైర్మన్ కేతా వెంకట లక్ష్మి, రోడ్లు భవనాల శాఖ కార్పొరేషన్ డైరె క్టర్ ముదునూరి చిన బాబు రాజు, సాంస్కృతిక నాట్యకాళా మం డలి డైరెక్టర్ బందెల పద్మ, మండల పార్టీ అధ్యక్షులు ముప్పర్తి నానీ, గ్రామశాఖ అధ్యక్షుడు పులగం రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ హరీష్

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై గురువారం పలుచోట్ల అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు. **ఆలమూరు:** మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సిల వైద్యాధికారులు డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్ డి.సాయి కిషోర్ ల ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై అవగాహన కల్పిస్తు, ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని గుమ్మిలేరు సబ్ సెంటర్లో వైద్యాధికారిని డాక్టర్ లక్ష్మీ స్నేహ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు ఈ పథకంపై అవగాహన కల్పిస్తు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ పథక ప్రధాన ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత తల్లి శిశు సంరక్షణ, మంచి పోషకాహారం, పరిశుభ్రత జీవన శైలిపై ప్రత్యేక అవగాహన, మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేల చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అనంత రామకృష్ణ, డాక్టర్ కె.భాగ్యశ్రీ, హెల్త్ విస్తరణ అధికారి జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంబాజీపేట పిహెచ్‌సి ఆధర్యంలో వాకలగరువు సచివాలయం లో సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు, వాకపల్లి కాశీ విశ్వనాధం అధ్యక్షతన అవగాహనా సదస్సు జరిగింది. డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ బి.అప్పారావు, ఆయుష్ డాక్టర్ శ్యామ్‌సుందర్, కిమ్స్ ఆస్పత్రి సర్జన్‌లు డాక్టర్ దీప్తి, అర్చన, విక్షిత, పిహెచ్ ఎన్.భూలక్ష్మి, ఎ.రాధా నరసింహం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** తాతపూడి సచివాలయం వద్ద గురువారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి పి.రత్నకుమార్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావుదొర, డిసిహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ఆరోగ్యకరమైన మహిళలే కుటుంబానికి వెన్నుముక అని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగభవాని పేర్కొన్నారు. మండలంలోని పళ్లవారిపాలెం సచివాలయం పరిధిలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియా న్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ దీక్షితులు, సర్పంచ్ చిక్కం పద్మజా (పల్లవారిపాలెం), చింతలపూడి ధననాగమణి (క్రాపచింతలపూడి), కొత్తలంక పిహెచ్‌సి వైద్యాధి కారులు డాక్టర్ ముకుందా, డాక్టర్ పూజ శ్రీ, డాక్టర్ రాగ మంజరి, చోడపనీడి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబానికి కీలకమని డిఎంఒ నక్కా వెంకటే శ్వరరావు సూచించారు మాకనపాలెం, అప్పనపల్లి గ్రామాలలో ఆయా సర్పంచ్‌లు మద్దాల బాబురావు, జి. మంగాలక్ష్మి అధ్యక్షతన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన సదస్సు, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లూటుకుర్రు, నగరం పి హెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ కె.సత్యవతి, డాక్టర్ జాన్ లెవీ, ఆయుర్వేద డాక్టర్ కనకదుర్గ, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గుమ్మి లేరు సబ్ సెంటర్‌లో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీ స్నేహ

వృద్ధునికి సకాలంలో చికిత్స అందజేత

ప్రజాశక్తి - కొత్తపేట

స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటుతో గురువారం అత్యవసరంగా చేరిన ఒక వృద్ధునికి సకాలంలో వైద్యులు సుమారు రూ.50 వేల విలువచేసే ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలను కాపాడారు. వివరాలు ఇవి.. కొత్తపేట మండలం వానపల్లి గాంధీ బొమ్మ సెంటర్‌కు చెందిన ఒగ్గు తాతారావుకు గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు అతను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యుడు వంశీ రోగి తాతారావు పరిస్థితిని పరీక్షించి వెంటనే అతనికి ఆసుపత్రిలో ఉన్న టెన్‌కేరెల్40 ఎంజి ఇంజక్షన్ ఇచ్చారు. దీంతో వృద్ధుడు కోలుకున్నాడని డాక్టర్ వంశీ తెలిపారు. వెంటనే అతన్ని మెరుగైన చికిత్స కోసం రాజమండ్రికి తరలించారు గుండెకు సంబంధించి అత్యవసరంగా వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో లభించడంతో రోగి బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా వైద్య సహాయం అందించిన డాక్టర్లకు ఆసుపత్రి సిబ్బందికి వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అక్టోబర్ 1న వాహన మిత్ర

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి ప్రభుత్వం ఆటో, మోటార్ క్యాబ్, మాక్సీ క్యాబ్ వాహనదారుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాహన మిత్ర ద్వారా రూ.15,000 ఆర్థిక సాయం అక్టోబర్ 1న అందిస్తామని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా గతంలో లబ్ధి పొందిన వాహనదారులకు వారు ఇచ్చిన బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేస్తారన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకొనేవారు ఈ నెల 19లోగా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త దరఖాస్తులను ఈ నెల 22 వ తేదీన మండల స్థాయిలో, 24న జిల్లా స్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన లబ్ధిదారులకు 2025 అక్టోబరు 1న వారి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారని తెలిపారు.